# కళ్లెత్తిచూడని కారణం

కొంపెల్ల సూర్యారావు



మా వాడు పరస్త్రీని తల్లివత్‌గా చూడాలి అని చెప్పే వాళ్లలో మొట్టమొదటివాడు—అంటే అల్లా చెప్పే వాళ్లలో మొట్టమొదటివాళ్లు చులాగ్గా కొన్ని వేలున్నారు—(వాళ్లలో వీడుకూడా) ఒక మొట్టమొదటివాడు. పరధనానికి ఆశించవద్దూ అని చెప్పేవాళ్లలో మొట్టమొదటివాళ్లలో ఒకడని నేను చెప్పడానికి సాహసించను కాని అల్లా చెప్పేవాళ్లలో ఆఖరికి రెండోవాళ్లలో నేనా ఒకడవుతాడని ఒప్పుకోమంటే ఒప్పుకోడానికి చాలా మంది సిద్ధంగా ఉన్నారని నాఊహ.

ఒకసారి బొంబాయిలో ఒక హోటలులో బస చేసేడు వీడు చూస్తోండగా వీడి ప్రక్కగదిలో ఒకావిడ దిగింది గొప్పగొప్ప రవ్వలహారాలు వగైరా నగలతోటీ, నౌఖర్లతోటీ కొంచెం బాగా డబ్బున్న బాపతుగా కనిపించింది—శెధవడబ్బు డబ్బుకేం—మంచి విద్యావంతురాలుటకూడా. ఆ మరునాడు ఆవిడ పాట, వాయిద్యాలు అట్టహాసంగా వినిపిస్తున్నాయి మనవాడుకూడా కొస్త అసాధ్యంగా పాటపాడీ రకమేనూ! పనిలేకపోయినా ఇంకో పదిహేనురోజు లాగేడు బొంబాయిలో, పరిచయాలుంటే ఎప్పటికేనా పనికొస్తాయని చెప్పి.

రోజూ వాళ్ల కచ్చేరీఅయిన అరఘంటకి మనవాడు కూడా యథాలాపంగా అందుకుని కడకి అద్భుతంగా పాడేస్తోండేవాడు. కాని, వీడెవడో పాడిచేసే గాయకుడు ఇక్కడున్నాడు అని ఆవిడ కొంచెమేనా లక్ష్యంచేసినట్టు గాని, ఈ మహానుభావుడి పరిచయంచేసుకు పావనమౌదామన్న కుతూహలపడ్డట్టుకాని మనవాడికి కనిపించలేదు ఎన్నివిధాల చూసినా.


“పోనీ ఎప్పుడో ఒక్కతీ ఉన్నప్పుడు మనమే వెళ్లి, ‘ఏం ఫలానా, ఈ ప్రక్కగదిలో పాడుతోన్నది మేమే అని చెప్పేద్దాం, తంటాఏముంది?” అనుకున్నాడు మనవాడు.

“మనం చెప్పేదొకటీ, చేసేదొకటీ అవుతుందేమో—కాకూడదు—సరే, అది అంతగా కాదూ, కూడదూ అని బలవంతంచేస్తే ఏమోకాని లేకపోతేమాత్రం మనం దీన్ని సాధ్యమైనంతవరకూ కలలోనేనా తలవకుండావుండే ప్రయత్నం చెయ్యాలి” అని కొంచెం గట్టిగా నిశ్చయించుకున్నాడు.

కొంత కుగుణం ఏమిటంటే ఆవిడ సంసారిలా మాత్రం కనిపించడం లేదు. భోగందేమో అని అనుమానం.

“భోగందయినా సరే పరస్త్రీకిందే కట్టుకుంటాం పోనీ మనం. మనకెల్లాఅయితేనేమి?” అనుకున్నాడు. తరవాత రెండుమూడురోజులూ ఓ పనిమాత్రం జరుగుతూ వచ్చింది. మనవాడి గుమ్మంముందునుంచి ఆవిడ నౌఖర్లు

రోజూ పదేనిసార్లు తిరగడం అదీ చూస్తే అనుమానంగానే వుంటోంది మొత్తంమీద ఆవిడ పంపి సేనే ఒస్తోన్నట్టు తోచింది. ఏదో మాట్లాడబోయి మానేస్తోన్నట్టు కూడా మనవాడికి కనపడుతోంది వాళ్ళధోరణి కాస్త కనిపెట్టి చూడగా,




'ఇదేదో వుంది, కాని! అనుకున్నాడు

అల్లా నాలుగురోజులు గడిచిందికాని ఈ అతుకేదో తేలకండా వుంది

"అఖరికి ఆవిడా సిగ్గుపడి, మనం సిగ్గుపడి ఊరుకుంటే ఒకళ్లవిలువ ఒకళ్లకి తెలియడం ఎల్లాగ? ఎక్కడవిద్యలు అక్కడే నశించిపోతాయి ఇల్లాగే" అని సాహసించి ఓ నౌఖర్ని పిల్చి, "మీ అమ్మగార్ని దర్శించవచ్చా" అన్నాడు ఆవిడ ఎవరు, సంగతేమిటని కనుక్కుంటే వీడనుకున్నట్టు ఆవిడ బోగందనిన్నీ సంగీతంలో చాలా పేరుపడ్డదనిన్నీ చాలా భాగ్యవంతురాలనిన్నీ వెళ్లి మాట్లాడవచ్చుని చెప్పేడు.

సాయంకాలం అవుతోంది కాస్త ఫలహారాలు సేవించి శేషం డాల్చి, తమలపాకులు బిగించి వాళ్ల గుమ్మంలో నౌఖర్ని పిల్చి, "మీ అమ్మగార్ని ఇప్పుడు చూడవచ్చేమో కనుక్కో" అన్నాడు. వాడు తిరిగొచ్చి "హాలులోకి దయచెయ్యండి. అమ్మగారు బట్టలు ధరిస్తున్నారు ఈ కుర్చీలో కూర్చోండి ఒస్తానన్నారు" అన్నాడు.

"అ—సరే." దయచేసేడు.

ఆవిడ గదితలుపు కొంచెం ఓరవాకలిగా తీసి తలతో మాత్రంచూసి, "అయ్యా తమరెవరు" అంది "మీప్రక్కగదిలో ఉంటున్నాను నేను నేనూ ఏదో సంగీతం కొంచెం పాడతాను' ఆ సరదాచొప్పున పాటపాడేవాళ్లంటే నాకు ప్రాణం" అంటూ చెప్పబోతున్నాడు "ఈ ప్రక్కగదిలో చాలా బ్రహ్మండంగా పాడుతోంటారే, ఎవరో!" అంది.

"బ్రహ్మండం ఏమిటి, ఏమిటో, అదే—నేనే" అన్నాడు (ఈలోపున బట్టకట్టుకోడం అయిపోయి నట్టుంది తలుపు తీసి) "తమరేనా! అల్లాగా! తమదర్శనం ఎప్పుడూ చెయ్యలేదు - ఇల్లా లోపలికి దయచెయ్యండి. నాకు చాలా సంతోషంగావుంది తమ ఇక్కడికి దయ చెయ్యడం!" అంటూ లోపలికి తగ్గుతూ చేతులు రెండూ జాపింది మనవాడికి కాస్త గాబరా పుట్టింది అల్లా కుర్చీ కేసి తిప్పనుకొబోసు ఆవిడ, చేతులు మనవాడికి ఈ మర్యాద కొత్తమూలాన్ని చిన్నప్రమాదం జరిగింది

—లోపలికి తగ్గింది - రమ్మంది—చూస్తే పడకగదిలా వుంది - చేతులు రెండూ జాపుతోంది - ఏమిటింక అనుమానం! అని ఆవిడ అభిప్రాయం తప్పులెఖ్ఖకట్టి - సరే ఏం బతిమాలించుకుంటే ఒకటీ, లేకపోతే ఒకటీనా అని చెప్పి—అసలు లెక్క తప్పింది మొదణ్ణించీని—తను కూడా చేతులు రెండూ జాపుకుని, దగ్గరసా వెళ్లబోయేడు. ఆవిడ చప్పుడయాలా గూబమీద ఒఖ్ఖటి పుచ్చుకుని కంగారుపడి, కేకలేసింది

'మీదగ్గరున్న పాడుగుణం ఇదే' అనబోయినవాడు మానేసి ఏమో, ఎందుకేనా మంచిదని చెప్పి తనుమాత్రం చప్పుడవకుండా బయటికి జారిపోయేడు. నౌఖ రడ్డగించడం, వాణ్ణి తప్పుకుని ఎల్లాగో బయటపడ్డం జరిగింది.

"ఇదేమిటి - ఇట్లా ఓచ్చింది!" అనుకున్నాడు. తరవాత ఒకనిమషం సరీగ్గా ఆలోచించి చూసుకుంటే ఏమీ

లేను. "అయినాసరే, దీనికీ ప్రాయశ్చిత్తం కావలసిందే - ఈ శిథిలసరసం అందరిదగ్గరా నా' మనిషినిబట్టి మనులుకో వాలిగాని!" అనుకున్నాడు. అయ్యో తీరా కొట్టేమే! వెళ్లిపోయేడే! మళ్లీ నాకు దొరుకుతాడా ఈయన! ఇంత మోటసరసం ఎందుకుచేసేను! అని తరవాత ఏంగుంజు కుందో, తన్నితాను తిట్టుకుందో, తల గోడనేసి కొట్టు కుందో, తనకోసం వెతుక్కుందో, ఏమేడిసిందో మన వాడికి తెలియదు కాని మరుసటిక్షణానికి మాత్రం మన వాడా ప్రక్కగదిలోకాదు పదిమైళ్లీ ఆవరణలోకూడా ఎక్కడా లేకుండా చక్కాపోయేడు, అది అరిచి చచ్చినా ఇంక దానికి దొరక్కూడదని

"ఛీ—థూ—బంఛత్—ఏదెట్లువున్నా సరే మన పాతపద్ధతే నిజంగా చాలా గొప్పపద్ధతి ఎట్లుచూసినా. ఇంకా అదీకాదంటాను. సర్గ్గా ఆలోచించి చూస్తే పర స్త్రీని తల్లిలతుగా కాదు—తల్లిలతూ సింగినాదం వతూను—దొంగమాదరోఛ్ఛేద్వతుగా చూడాలి, మళ్లీ మాట్లాడితే" అనుకున్నాడు

"ఉత్తి అనుకోడమే కాదు, ఆచరణలో పెట్టెయ్యడమే" అనుకున్నాడు

అదిమొదలు వాడు తలకాయ క్రింద కొంచుకుని నడ వడం మొదలెట్టేడు, పరస్త్రీ కనిపిస్తుందేమో అని ఆ దరి మిలాని—సరే—వాడికి కళ్లు జబ్బుచెయ్యడం, నిజంగానే తలఎత్తిచూడలేకపోవడం అదీ తటస్థించింది.

అహా అంటే, కొంతమంది నాతో దెబ్బలాడేం వాడికి కళ్లు జబ్బుచేసేయి అందుచేత వాడు తలఒంచుకు నడుస్తుంటా కళ్లు పైకి ఎత్తలేకపోవడంచేతకాని మరేమీ కారణం కాదన్నారు.

ఈ గొడవయినది మొదలుకునే వాడు తలఒంచుకుని నడవడం మొదలెట్టేడు మొదలెట్టిన దరిమిలాని ఎప్పుడో రెండుసంవత్సరాలికి కాబోసు వాడికి కళ్లు జబ్బుచెయ్యడం నిజంగానే కళ్లెత్తిచూడలేకపోడం ఒస్తే

ఆ రెండేళ్లూ చూడగలిగే చూడకపోతా!

—— o ——


**ఇంద్రజాల మహేంద్రజాలము** ఈగ్రంథములో జర్మనీగారడి, హస్తలాఘవము, అంగ్ల ఇంద్రజాలము, మంత్రశాస్త్రము, భూతవైద్యము, యంత్రములు, చీట్లపేక తమాషాలు, వినోదవిద్యలు మనుష్యుని మాయముచెయుట, మామిడిచెట్టును పుట్టించుట, జీవముతో సమాధి యగుట, శరీరము లేని తలచేత మాట్లాడించుట, గాలిలో మనుష్యుని నిలుపుట మొదలగు విచిత్రము లున్నవి దీనిచే మేజిక్ చేయగలరు వెల రు 4

**చమత్కార గణితము.**—(అప్రూవ్డు) ఇందులో విచిత్ర వినోద మనోగణితములు, సమస్యలు చిక్కు ప్రశ్నలు, యుక్తి తమాషా లెక్కలు, గణితావధానము గలవు దీనిని చదివిన తెలివి కలుగును. వెల రూ 1

**ప్రత్యేక తాయెత్తు.**—దీనిని ధరించుకొనిన గొప్పవారిదయ, కార్యసిద్ధి, ధనలాభము, వ్యాపారవృద్ధి, వ్యాయస్థలములలో అనుకూలము, పరీక్షలో జయము, ఉద్యోగము చేకూరుట, అదృష్టము మొదలగునవి కలుగును కష్టములను, గండములను తొలగించును ఆరోగ్యము బలము తెలివి అందము నిచ్చును ఇది అనేకమందిచే మెప్పుపొందినది రూ 8—8—0 లు పంపిన దీనిని పంపెదము

కావలయువారు పి. ఆర్. జనార్దనంనాయుడు, ఒంగోలు, (గుంటూరుజిల్లా) అనిర్వాయుడు